సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింది ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

9705347494

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

భీమునిపట్నం: భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు గడువు ఈనెల 17 తేదీ వరకు పొడిగించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీల్లో ప్రవేశాలు కల్పిస్తున్నామని, ఆయా కోర్సుల్లో చేరేవారు కళాశాల్లో సంప్రదించాలని కోరారు.

జాహ్నవికి కలెక్టర్ అభినందన



జాహ్నవిని అభినందిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

భీమునిపట్నం: కస్తూర్బాగాంధీ విద్యాలయానికి చెందిన విద్యార్థిని జాహ్నవిని శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున అభినందించారు. ఇక్కడ చదివిన కె.జాహ్నవి శ్రీకాకుళంలోని ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. ఈమేరకు కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, కస్తూర్బా ప్రిన్సిపాల్ గంగా కుమారి పాల్గొన్నారు.

కాలువలో పడి వ్యక్తి మృతి



పద్మనాభం: పద్మనాభం గ్రామంలోని గోస్తని నది వంతెనకు సమీపంలో కల్వర్టు మీద నుంచి కాలువలో పడి ఒకరు శనివారం మృతి చెందినట్టు సీఐ సన్యాసినాయుడు తెలిపారు. మద్ది గ్రామానికి చెందిన తాలాడ శ్రీను (45) ఇదే మండలం ఇసకలపాలెంలో ఉన్న కూతురు ఇంటికి వచ్చాడు. సాయంత్రం నాలుగు తిరిగి మద్ది వెళుతుండగా మార్గమధ్యలో కృష్ణాపురం కాలువ అనుసంధానంగా ఉన్న కల్వర్టు మీద కూర్చుని ప్రమాదవశాత్తు పడిపోయి మృతి చెందాడు. స్థానికులు కాలువలో ఉన్న మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారమిచ్చారు. మృతుడు భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

పిడుగుపడి గృహోపకరణాలు దగ్ధం



పద్మనాభం: మండలంలోని బి.ఆర్.తాళ్లవలసలో శుక్రవారం రాత్రి పిడుగు పడి ఒడిశాల రమణమ్మ శ్లాబ్ ఇల్లు బీటలు వారింది. రాత్రి ఏడు గంటల సమయంలో పిడుగు పడడంతో నాలుగు చోట్ల గోడలు బీటలు వారాయి. ఇంట్లో ఫ్యాన్లు, ఫ్రిజ్, టీవీ కాలిపోయాయి. సుమారు రూ.2.50 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితురాలు చెప్పింది. ఈ ఇంటి సమీపంలోని 30 ఇళ్లలో గృహోపకరణాలు కాలిపోయాయి. సర్పంచ్ చందక శ్రీను ఈ ఇళ్లను పరిశీలించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



పథకాల కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కొమ్మాది: అర్హులందరికీ ప్రభుత్వం ద్వారా నవరత్నాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 8వ వార్డు శాంతినగర్, గణేష్‌నగర్, మునలయ్యపాలెంలో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు, ప్రభుత్వ అందజేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అదే విధంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీదేనన్నారు. ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయన్నారు. పలు చోట్ల మంచినీటి సమస్య తీర్చాలని, అంగన్వాడీ భవనం, సామాజిక భవనం నిర్మించాలని స్థానికులు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, వార్డు అధ్యక్షులు పోలిరెడ్డి, లొడగల రామ్మోహన్, ఉప్పులూరి గోపి, అల్లాడ ఉమా మహేశ్వరరావు, దువ్వి వాసు, నొడగల రాంబాబు, మాదు చంటి, బుజ్జి, రమణమూర్తి, సీరపు వంశీకృష్ణారెడ్డి, చిల్లా శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో సమస్యలు పరిష్కారం



లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పద్మనాభం: సమస్యలు పరిష్కారం కోసమే సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి 'జగనన్న సురక్ష' పథకానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని రెడ్డిపల్లి, తునివలస గ్రామాల్లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టీడీపీ పాలనలో పచ్చ చొక్కాల సమస్యలే పరిష్కారమయ్యేవన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక పార్టీలతో సంబంధం లేకుండా జగనన్న సురక్షతో అందరి సమస్యలు పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. గతంలో జనన, మరణ, క్యాస్ట్ సర్టిఫికెట్లు కోసం అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. రెడ్డిపల్లిలో వైఎస్సార్ బీమా కింద మృతురాలు వాడపల్లి రమణమ్మ కుటుంబానికి రూ.లక్ష మంజూరు కాగా తక్షణ సహాయం కింద రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జెడ్పీటీసీ సభ్యుడు సుంకర గిరిబాబు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు సిరుగుడి ఆదినారాయణ, ఈర్ల ఈశ్వరరావు, ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

రామాద్రిలో శనిత్రయోదశి పూజలు



పూజలు చేస్తున్న భక్తులు



పూజలు అందుకున్న శనీశ్వరుడు

కొమ్మాది : జీవీఎంసీ 4వ వార్డు భీమిలి బీచ్ రోడ్డు రామాద్రిలో ఆషాఢ బహుళ శనిత్రయోదశి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వైష్ణవ కుంభేశ్వరస్వామికి అభిషేకాలు, శ్రీ భూ సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించి అనంతరం శనీశ్వరునికి తైలాభిషేకాలు జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శనివారం స్వామి వారికి ప్రీతికరమైన రోజు కావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వందలాది మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు.

భక్తి శ్రద్ధలతో త్రయోదశి పూజలు

పీఎంపాలెం: త్రయోదశి పుణ్య దినం సందర్భంగా శనివారం ఈ ప్రాంతంలోని నవగ్రహాల మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బక్కన్నపాలెం రోడ్డులోగల శ్రీ శృంగేరీ శంకర మఠం శివాలయం వద్దగల నవగ్రహాలకు భక్తులు త్రయోదశి త్రయోదశి సందర్భంగా శనీశ్వరునికి తైలాభిషేకం చేశారు.

నైపుణ్యంతో కూడిన విద్య అందించాలి



మాట్లాడుతున్న ఆర్‌జేడీ జ్యోతికుమారి

భీమునిపట్నం: విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందివ్వాలని అప్పుడే వారు మంచి ఫలితాలను సాధిస్తారని రీజినల్ జాయింట్ డైరెక్టర్(ఆర్‌జేడీ) ఎం.జ్యోతికుమారి అన్నారు. సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ పాఠశాల వద్ద వ్యాయామ అధ్యాపకులకు మూడు రోజులపాటు కృత్యాధార జీవన నైపుణ్యాల శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యనందించాలన్నారు. సమగ్ర శిక్ష ఏపీసీ బీ.శ్రీనివాసరావు, జిల్లా విద్యాశిక్షణ సంస్థ (డైట్) ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్, అధ్యాపకలు గొట్టేటి రవి, మాధవి, హరిణి, మ్యాజిక్ బస్సు రీజినల్ కో ఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ దినేష్ పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ పక్కాగా నిర్వహించాలి



మాట్లాడుతున్న జిల్లా విజిలెన్స్ అధికారి నిర్మలాదేవి

ఆనందపురం : ఉపాధి హామీ పథకం పనులను సామాజిక తనిఖీని పక్కాగా నిర్వహించాలని జిల్లా విజిలెన్స్ అధికారి నిర్మలా దేవి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో అడపా లవరాజు అధ్యక్షతన అధికారులు, సామాజిక తనిఖీ బృంద సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలాదేవి మాట్లాడుతూ గ్రామాల్లో తనిఖీకి వెళ్లే బృందాలు నేరుగా ఉపాధి కూలీలనే కలిసి వేతనాల వివరాలను రాబట్టాలన్నారు.

ఎంపీడీవో అడపా లవరాజు మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరానికి మండలంలోని 28 పంచాయతీలలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు వేతనాలు కింద రూ.13 కోట్లు, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.1.86 కోట్లు వ్యయం చేశామని చెప్పారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ మన్మథరావు , ఈసీ తిరుమలరావు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రోడ్డు మార్జిన్



దెబ్బతిన్న మార్జిన్

భీమునిపట్నం: భీమిలి సమీపంలోని గొల్లలపాలెం వద్ద రోడ్డు మార్జిన్ పక్కన గొయ్యిపై పూడ్చిన మట్టి ప్రమాదకరంగా మారింది. భీమిలి నుంచి విశాఖకు వెళ్లే డైరెక్ట్ రోడ్డు ఇదే కావడంతో నిత్యం బస్సులు, లారీలతోపాటు ఇతర వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. కొద్ది రోజుల క్రితం రోడ్డు మార్జిన్ పక్కన పొడవుగా కేబుల్స్ అమర్చేందుకు ఓ ప్రైవేటు సంస్థ గోతులు తవ్వించింది. గోతులపై తూతూ మంత్రంగా మట్టి కప్పేసి వదిలేశారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

ఇరువర్గాల రాజీ

తగరపువలస: ఈ నెల 13న భీమిలి మండలం చిప్పాడ పంచాయతీలో మాజీ సైనికులు సరగడ రాజారెడ్డి, జీరు రమణలకు చెందిన సర్వే నంబర్ 141/2లో అక్రమంగా ప్రవేశించి విద్యుత్ సిబ్బంది యంత్రాలతో ఎకరం సరుగుడు తోట నరికివేత కేసు రాజీమార్గం పట్టింది. తోట నరికివేతలో హస్తం ఉందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న భీమిలి ఏపీఈపీడీసీఎల్ ఉన్నతాధికారి ఎట్టకేలకు వెనక్కు తగ్గి బాధితులతో రాజీ కుదుర్చుకున్నారు. న్యాయస్థానం, రెవెన్యూ అధికారులు తోడ్పాటుతో వారు చెప్పినట్టు నడుచుకుంటామని పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకున్నారు. తోట నరికిన తరువాత బాధితులు విద్యుత్ ఉద్యోగికి చెందిన కారు అద్దాలు ధ్వంసం చేసినట్టు కూడా ఆయన భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి



బదిలీ అయిన ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ రఘువర్మ

పద్మనాభం: ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి.రఘువర్మ అన్నారు. మండలంలోని కృష్ణాపురంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం పద్మనాభం మండలంలో పనిచేసి ఇతర మండలాలకు బదిలీ అయిన సబ్బవరపు అప్పన్నబాబు, కరుభుక్త సన్యాసినాయుడులతో పాటు 15 మంది ఉపాధ్యాయులను పద్మనాభం మండల ఏపీటీఎఫ్ తరుపున ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా రఘువర్మ మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులను మైదాన ప్రాంతాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

మండల ఏపీటీఎఫ్ అధ్యక్షుడిగా పద్దరాజు

అనంతరం మండల ఏపీటీఎఫ్ శాఖ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా నమ్మి పద్దరాజు, ప్రధాన కార్యదర్శిగా కె.గౌరినాయుడు, ఉపాధ్యక్షుడిగా ఆవనాపు ఆదిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బోని సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో రాష్ట్ర ఏపీటీఎఫ్ మాజీ కార్యదర్శి వెంకటపతిరాజు, జిల్లా అధ్యక్షుడు కోటాన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, మాజీ అధ్యక్షుడు మొకర అప్పలనాయుడు పాల్గొన్నారు.

అందుబాటులో వరి విత్తనాలు



మాట్లాడుతున్న ఏవో చలం

పద్మనాభం: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎంపీఎస్ చలం అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చలం మాట్లాడుతూ వరి విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో ఉన్నాయన్నారు. డ్రోన్ పరికరం సబ్సిడీపై రైతులకు అందజేస్తామన్నారు. డ్రోన్ పరికరం కావాలంటే ఐదుగురు రైతులు గ్రూపులుగా ఏర్పడాలన్నారు. డ్రోన్ పరికం అసలు ఖరీదు రూ.10 లక్షలు కాగా రూ.4లక్షలు సబ్సిడీ ఉంటుందన్నారు. రూ.1లక్ష రైతు కట్టాల్సి ఉంటుందన్నారు. రూ.5లక్షలు బ్యాంకు ఇస్తుందన్నారు. రెడ్డిపల్లి పశువైద్యాధికారి శ్రీనివాసరావు, సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత భారతదేశంపై వ్యాస రచన పోటీలు

కొమ్మాది : జీవీఎంసీ 4వ వార్డు బీచ్‌రోడ్డు మంగమారిపేటలోని వారిజా నేత్ర విద్యాలయంలో భారత్ పెట్రోలియం ఆధ్వర్యంలో కాలుష్య రహిత భారతదేశం అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం ప్లాస్టిక్ వినియోగం వలన జరిగే అనర్థాలను వివరించారు. పిల్లలకు స్టీల్ వాటర్ బాటిల్స్, పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ హరిహరి వర్మ, బి.మురుగన్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

తగరపువలస: గర్భిణులు పోషకాహారం తీసుకునేలా ఆరోగ్య సిబ్బంది ప్రోత్సహించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ పి. జగదీశ్వరరావు ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం భీమిలి మండలం మజ్జివలస విలేజ్ క్లినిక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యసిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఆయన వెంట డీపీఎంవో డాక్టర్ రమారెడ్డి, వైద్యులు ఏబీ మల్లికార్జునరావు, సమత తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

వైద్యులు, ఏఎన్‌ఎంలతో డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు

మహారాణిపేట: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి(డీఎంహెచ్‌వో) డాక్టర్ పి.జగదీశ్వరరావు సూచించారు. సిరిపురం చిల్డ్రన్స్ ఎరీనాలో శనివారం సీజనల్ వ్యాధులపై ఏఎన్ఎంలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వానా కాలం నేపథ్యంలో వర్షాలు విస్తరంగా కురిసే అవకాశం ఉందన్నారు. ఈ సమయంలో వ్యాధులపై వైద్యులు, ఏఎస్ఎంలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. నేషనల్ ఫీవర్ హెల్త్ సర్వేను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన మార్గదర్శక సూత్రాల ప్రకారం సర్వే చేసి వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ఈ విషయంలో ఏఎస్ఎంలు, వైద్యులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు డాక్టర్ సత్యవేణి, డాక్టర్ సమత, నోడల్ అధికారి డాక్టర్ రమారెడ్డి, వివిధ ప్రోగ్రాంల అధికారులు పాల్గొన్నారు.

ఈ చలానాల రద్దుకు డిమాండ్



మధురవాడ: ఈ చలానాలు వెంటనే రద్దు చేయాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు. శనివారం మధురవాడలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వామనమూర్తి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఈ చలానాలు భారంగా మారాయన్నారు.